# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

వరంగల్ సంపుటి : 2 సంచిక : 295 శుక్రవారం 18- 04 - 2025 పేజీలు : 08 వెల : 5
www.telanganamuchatlu.in



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209


# తొలిరోజే బిగ్ డీల్



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ అభివృద్ధి కోసం ఎందాకైనా%ొ% ఎక్కడికైనా అంటోన్న సీఎం రేవంత్ జపాన్ పర్యటన కొనసాగుతోంది. పెట్టుబడులే లక్ష్యంగా 8 రోజుల పాటు పర్యటించనున్నారు. ఇక జపాన్‌లో ల్యాండ్ అవ్వగానే అక్కడి భారత రాయబారి శింబు జార్జ్.. సీఎం సహా అధికారులకు ఆతిథ్య విందు ఇచ్చారు. టోక్యోలోని వందేళ్ల నాటి ఇండియా హౌజ్‌లో ఇచ్చిన విందులో సీఎం రేవంత్ బృందంతో పాటు పలువురు తమిళనాడుకు చెందిన ఎంపీలు పాల్గొన్నారు. వివిధ అంశాలపై రాయబారి, తమిళ ఎంపీలతో సీఎం రేవంత్ చర్చించారు.సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్ కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది. టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. ముఖ్యమంత్రి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.దాదాపు రూ. 1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెనీ కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్ట్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్ పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు.జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టుబడును ఆకర్షించే అంచనాలున్నాయి. మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడుతుందని సీఎం రేవంత్

2లో

# భారీగా పెరగనున్న మద్యం ధరలు.

**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్. ఇటీవలే బీర్ల ధరలు పెరగ్గా.. తాజాగా ఇతర లిక్కర్ ధరలు కూడా పెంచేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతోంది. అయితే బడుగు వర్గాలు ఎక్కువగా సేవించే.. చీఫ్ లిక్కర్ ధరలో ఎలాంటి సవరణ ఉండదని సమాచారం. ఎక్కువ ధరలు కలిగిన లిక్కర్ పైనే.. కాస్త పెంపు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై మదింపు జరుగుతుంది. ఎంఆర్పీ ధర ఆధారంగా రేట్ల పెంపు ఉంటుంది. బాటిల్ రేటు రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్‌పైన కనీసం 10 శాతం పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచనగా చెబుతున్నారు. రెండు, మూడు రకాల ధరల పెంపు ప్రపోజల్స్ అధికారులు ప్రభుత్వం ముందు ఉంచనున్నారు. ఆయా విధానాల్లో ఎంత ఆదాయం సమకూరుతుందో కూడా రిప్రజెంటేషన్ ఇస్తారు. వాటిపై ప్రభుత్వం రివ్యూ చేసి.. ఫైనల్‌గా నిర్ణయం తీసుకుంటుంది. లిక్కర్‌పై రేట్ల పెంపు ద్వారా ప్రభుత్వ ఖజానాకి ఏడాదికి రూ. 2000 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుంది అన్నది అధికారుల అంచనా. ఫిబ్రవరి నెలలో తెలంగాణలో బీర్ల రేట్లు పెరిగిన విషయం తెలిసిందే. దాదాపు 15 శాతం వరకు రేట్లు పెంచారు. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20

2లో



# గ్రూప్ 1 అభ్యర్థులకు హైకోర్టు షాక్..

**తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్, ఏప్రిల్ 17: తెలంగాణ గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికై.. నియామక పత్రాల కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు షాకింగ్ న్యూస్ ఇది. గ్రూప్ 1 పోస్టుల భర్తీ విషయంలో రాష్ట్ర హైకోర్టు సంచలనం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్ 1 ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర హైకోర్టు బ్రేక్ వేసింది. విచారణ పూర్తయ్యే వరకు గ్రూప్ 1 నియామక పత్రాలు ఇవ్వొద్దని స్పష్టం చేసింది. అయితే, ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్స్ వేరిఫికేషన్ కొనసాగించవచ్చునని హైకోర్టు తెలిపింది. దీంతో గ్రూప్ 1 పోస్టుల భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యం అయ్యేలా కనిపిస్తోంది.



# పేదలకు సర్కార్ తీపి కబురు..



**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, అప్పీళ్లు, భూ రికార్డుల సవరణల కోసం తొలుత తెలంగాణలోని నాలుగు మండలాల్లో భూ భారతిని ప్రారంబించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపురం, నారాయణపేట జిల్లా మద్దూరు మండలాల్లో భూముల క్రయవిక్రయాలు, ఇతర భూ సంబంధిత సేవలు భూ భారతి పోర్టల్ ద్వారా నిర్వహించనున్నారు.భూభారతి పైలెట్ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసిన ఈ 4 మండలాల్లో నేటి నుంచి రెవెన్యూ సదస్సులు జరగనున్నాయి. అక్కడ రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారులు దరఖాస్తులు స్వీకరించి, వాటిని పోర్టల్ ద్వారా పరిష్కరిస్తారు. ఈ సదస్సులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేడు నారాయణపేట జిల్లా మద్దూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొంగులేటి.. భూ భారతి చట్టం దేశంలోనే రోల్ మోడల్ కాబోతోందని అన్నారు. గతంలో ధరణిలో డబ్బులు కట్టాల్సి వచ్చేదని.. భూ భారతిలో రూపాయి కూడా చెల్లించకుండానే అప్లికేషన్లు చేసుకోవచ్చునని చెప్పారు.అదే సమయంలో తెలంగాణలోని పేదలకు ఆయన తీపి కబురు చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల భూములను కొల్లగొట్టిందని ఆరోపించిన పొంగులేటి.. ఆడిట్ చేసి ఆ భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. ధరణిని అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ లక్షలాది ఎకరాలను దొచేసిందన్నారు. ధరణిలో తప్పులు ఉన్నాయంటూ బీఆర్ఎస్ నేతలే తన వద్దకు వచ్చారని వెల్లడించారు. భూ భారతి పోర్టల్ ద్వారా ఆక్రమణ గురైన భూములను స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అనంతరం వాటిని రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# గద్దర్ అవార్డ్స్..

## 15 మందితో జ్యూరీ నియామకం..

**తెలంగాణ ముచ్చట్లు :** తెలుగు చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'గద్దర్' అవార్డులను ఇవ్వనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే గద్దర్ అవార్డుల జ్యూరీ కమిటీకి ఛైర్మన్‌గా సీనియర్ నటి జయసుధను ఎంపిక చేశారు. మొత్తం 15 మందితో సభ్యులతో జ్యూరీని ఏర్పాటు చేసారు. సభ్యుల వివరాలను ప్రభుత్వం వెల్లడించింది. గద్దర్ అవార్డుల కోసం ఏర్పాటైన జ్యూరీలో నటి జీవిత రాజశేఖర్ సభ్యురాలిగా ఉన్నారు. దర్శకులు దశరథ్, వీఎన్ ఆదిత్య, నందిని రెడ్డి, ఎల్. శ్రీనాథ్, శివ నాగేశ్వరరావు, ఉమా మహేశ్వర రావులకు చోటు కల్పించారు. అలానే లిరిసిస్ట్ కాసర్ల శ్యామ్, నిర్మాత ఏడిద రాజా, ఎగ్జిబిటర్ విజయ్ కుమార్ రావు, ఫిలిం అనలిస్ట్ గౌతమ్, జర్నలిస్టులు వెంకట రమణ, లక్ష్మీ నారాయణ సభ్యులుగా ఉన్నారు. ఎఫ్‌డీసీ ఎండీ ఈ జ్యూరీకి కన్వీనర్ గా, జయసుధ చైర్మన్ గా వ్యవహరిస్తారు.



# తొలిరోజే బిగ్ డీల్

అన్నారు.
తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు.
తెలంగాణ, హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్ట్స్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దై సకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

## భారీగా పెరగనున్న మద్యం ధరలు.

నుంచి రూ.30 వరకు ధర పెరిగింది. గతంతో పోలిస్తే ముడి సరుకుల ధరలు పెరగడంతో%జ% రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల తర్వాత బీర్ల ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. లిక్కర్ సప్లై చేసే కంపెనీల నుంచి విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలపై రీసెర్చ్ చేసిన కమిటీ ప్రభుత్వానికి రిపోర్ట్ ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసి ని సద్వినియోగం చేసుకోవాలి.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు.

**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని ఎల్లాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళ రేణుకుంట్ల రమ భర్త అనారోగ్యానికి గురికాంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఇచ్చిన ఐదు లక్షల రూపాయల వల్ల కనబడుట బ్రతికాడు అని కంటతడి పెట్టుకుంటే చెప్పడంతో ఎమ్మెల్యే నాగరాజు కూడా కన్నీరు అయ్యారు. తన భర్తకు ఎల్ఓసి ఐదు లక్షలతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స అందించి ప్రాణాలు కాపాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యాలకు గుర్రైన వారు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించకుండా నా దగ్గరికి వస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిమ్స్ ఆస్పత్రికి ఎల్ఓసి మంజూరు చేస్తానని పేదలు డబ్బులు వృధా చేసుకోకుండా ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీకి గురి కాకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ఓసిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## చలో వరంగల్ పోస్టల్ ఆవిష్కరణ.

### గులాబీ జెండాను గుండెలకు హత్తు కుందాం.
### హసన్ పర్తి మండల అధ్యక్షుడు బండి రజిని కుమార్.




**హసన్ పర్తి,తెలంగాణ ముచ్చట్లు.** బిఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే రజితోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బండి రజని కుమార్ కోరారు. ఈనెల 27వ తేదీన వరంగల్లోని ఎల్కతుర్తి మండల కేంద్రంలో లక్షలాది మందితో నిర్వహించే రజితోత్సవ సభ చలో వరంగల్ పోస్టర్ ను హసన్ పర్తి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ రజితోత్సవ సభకు ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని ఈ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో 66 వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్,1వ డివిజన్ అధ్యక్షుడు నరెడ్ల శ్రీధర్,పోలపల్లి రామ్ మూర్తి,కొండపాక రఘు,సత్యపాల్ రెడ్డి, గిన్నార రవీందర్,ఉపాధ్యక్షుడు ఇమ్మడి రాజేందర్,తాళ్ల వేణుగోపాల్, బిఆర్ఎస్వి నాయకుడు జట్టి రాజేందర్, గొర్రె రమేష్,నాగరాజు,శ్రావణ్,నరేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు.

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు.

హసన్ పర్తి మండల పరిధిలోని గ్రామంలో గురువారం రోజున వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కె. ఆర్.నాగరాజు వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. జయగిరి గ్రామంలోని మణికంఠ గ్రామ ఐక్య ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్, రెండవ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో పాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సన్నాలు పండించే రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అన్నారు. సన్నాలు పండించిన రైతుల వద్ద నుండి ప్రభుత్వం కొనుగోలు చేసి మళ్లీ పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కావున రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే పంటను అమ్మాలని సూచించారు వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటుందో తెలియడం లేదని కావున కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు.తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



అని ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏడాదిన్నర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తూ ముందుకు వెళ్తున్న గొప్ప ప్రజా ప్రభుత్వమని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు పండించిన ప్రతి గింజను తెలంగాణ ప్రభుత్వమే కొంటుందని సన్న రకాని క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని రైతులకు ఏ ఇబ్బంది ఉన్నా తెలియజేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి,ఆత్మకూర్ కెఎంసి వాయిస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ పల్లె దయాకర్,మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బండ రత్నాకర్ రెడ్డి, 65వ డివిజన్ కార్పొరేటర్ గుగులోతు దివ్య రాణి,గ్రామ పార్టీ అధ్యక్షుడు సునీల్,దేవరకొండ అనిల్,రవి,రమేష్ శివ,తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భూభారతి చట్టం పై అవగాహనా సదస్సు.






**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు.**
హసన్ పర్తి మండల పరిధిలోని ఎర్రగట్టు గుట్ట బాలాజీ గార్డెన్స్ లో మండల రైతులకు భూభారతి చట్టంపై అవగాహన కోసం నిర్వహించే సదస్సులో హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తో కలిసి వర్ధన్ పేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ధరణి స్థానంలో రైతులకు ప్రజలకు ఉపయోగపడే నూతన చట్టం భూ భారతిని తీసుకు వస్తానని మాట ఇచ్చిన ప్రకారం భూభారతిని తీసుకువచ్చారని అన్నారు. రైతులు,ప్రజల అభిప్రాయాలను తీసుకునే భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని పైలట్ ప్రాజెక్టు కింద హనుమకొండ జిల్లాలోని హసన్ పర్తి మండలంలో చేయడం సంతోషకరంగా ఉందన్నారు.భూమిని రైతులు,ప్రజలు ప్రాణ ప్రదంగా చూసుకుంటారని ధరణి పోర్టల్ తీసుకురావడంతో గ్రామాల్లో మనశ్శాంతి లేకుండా పోయిందన్నారు. రైతులు,ప్రజల భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం తీసుకువచ్చామని మాట ఇచ్చిన ప్రకారం నిలబెట్టుకున్నామని చెప్పారు. న్యాయంగా ఉన్న సమస్యల పరిష్కార కోసం నిలబెడతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ చట్టం ద్వారా సమస్యలు పైసా ఖర్చు లేకుండా నిజమైన రైతులకు ప్రజలకు హక్కులు లభిస్తాయన్నారు. కార్పొరేషన్ పరిధిలో విలీన గ్రామాలలో చాలా విలువైన భూములు ఉండడంతో భూ సమస్యలు వస్తున్నాయని ఈ విషయాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గవర్నమెంట్ భూములను కాపాడుతామని చెరువులను ఆక్రమించినట్లయితే తప్పనిసరి చర్యలు తీసుకుంటామని ఈ చట్టం ద్వారా ఏమైనా న్యాయపరమైన సమస్యలు తలెత్తినప్పుడు కమిషన్ ఏర్పాటు చేస్తారని తద్వారా వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని అన్నారు.రైతులు ప్రజల మేలుకోసమే ఈ చట్టాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి,ఆర్డీవో రమేష్ రాథోడ్,ఎమ్మార్వో చల్లా ప్రసాద్, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,ఏవో అనురాధ,హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి,ఆత్మకూర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగళ్ళపల్లి తిరుపతి,సొసైటీ చైర్మన్లు బిల్లా ఉదయ రెడ్డి,చల్ల గోపాల్ రెడ్డి,మెరుగు రాజేష్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్లు రాజీవ్ గాంధీ,రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు చేరిక పూల తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాదయాత్ర



**తెలంగాణ ముచ్చట్లు :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల గోపినగర్, నెహ్రూనగర్, బాపునగర్ బస్తీలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు, డ్రైనేజీ పలు సమస్యలపై సంబంధిత అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . స్థానిక ప్రజల నుండి వినతులు స్వీకరించారు. పారిశుధ్య పనులు క్రమంగా నిర్వహించడం లేదని, ఓపెన్ డ్రైనేజీ చెత్త నిండిపోయి ఇబ్బందులు ఎదుర్కోంటున్నామని, బస్తిల్లో పలు చోట్ల స్ట్రీట్ లైట్లు లేక చీకట్లో నడవాల్సిన పరిస్థితి నెలకొందని కార్పొరేటర్ గారి దృష్టికి తెచ్చారు. పలు సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోగా, మరికొన్నింటిని త్వరలో పరిష్కరిస్తామని స్థానికులకు కార్పొరేటర్ గారు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... అధికారులకు, కాంట్రాక్టర్లకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని కార్పొరేటర్ గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం బ్రిజేష్, డిజిఎం నరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, శ్రీకాంత్, గఫర్, సాయికిరణ్ గౌడ్, మహేష్, సుధాకర్ రెడ్డి, నర్సింహా, సత్యనారాయణ, నరసింహ, నర్సింహా రెడ్డి, దస్తగిరి, రజాక్, అలీ, శ్రీనివాస్, అశోక్, రేణు, రమేష్, నాగేశ్వరావు, రామకృష్ణ, శేషరావు, ప్రవీణ్, గౌతమ్, గిరిజ, లక్ష్మి, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# జే.వి.ఆర్ సి.హెచ్.పి లో డస్ట్ నియంత్రణ చర్యలు చేపట్టాలి.

## ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్.





**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
సింగరేణి సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ నాగేశ్వర రావు ఆధ్వర్యంలో డీ.జీ.ఎం సోమశేఖర్ ను కలిసిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.
వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం సి.హెచ్.పి వర్కింగ్ ప్లేస్ లను సందర్శించి ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ..
సింగరేణిలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేస్తున్న జే.వి.యర్ సి.హెచ్.పి ఉద్యోగులకు ఇన్సెంటివ్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఐ.ఈ.డి నార్మ్స్ ప్రకారం మ్యాన్ పవర్ సర్దుబాటు చేయాలని కోరారు. యాక్టింగ్ ప్రకారం ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలని కోరారు. ఉద్యోగులకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా పిట్ హెడ్ బాత్రూంలు, బైక్ పార్కింగ్ షెడ్, ఆఫీస్ స్టాఫ్ ఫర్నిచర్, క్యాంటీన్ ఫర్నిచర్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఉద్యోగులకు రెస్ట్ హాల్స్ సౌకర్యం మరియు లాకర్ సదుపాయం కల్పించాలని కోరారు.
ఉద్యోగులను సైలో బంకర్ నుండి సి.ఆర్.సి తీసుకెళ్ళుట కొరకు కన్వినెన్స్ వాహనాలను సర్దుబాటు చేయాలని కోరారు. సైలో బంకర్ కు సంబంధించిన లిఫ్ట్ ను వెంటనే మరమ్మతులు చేపించాలని కోరారు. సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసిన ఉద్యోగులను ఘనంగా రిటైర్మెంట్ సన్మానం చేయుటకు ఓపెన్ స్టేజ్ ఏర్పాటు చేయాలని కోరారు. డీ.జీ.ఎం సోమశేఖర్ సానుకూలంగా స్పందించి సమస్యలను తమ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను అని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీలు రిషీశ్వరరావు, సీతారామరాజు, బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి ), కోటేశ్వరరావు ( ఇన్చార్జి ఫిట్ సెక్రెటరీ, జే.వి.ఆర్ ఓసి ), నాయకులు రామకృష్ణ, రమేష్ , వెంకన్న, నాగేందర్ రావు, వెంకటేశ్వర్లు, నవీన్, రత్నాకర్, మురళి, రమేష్, నగేష్, మోహన్ ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పాత్ర చిరస్మనీయం

### ఉద్యోగికి పదవి విరమణ సహజం
### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు
### డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ఉపాధ్యాయుల పాత్ర చిరస్మనీయమని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణానికి చెందిన కొంకల శివకుమార్ ఉపాధ్యాయ వృత్తికి పదవీ విరమణ సందర్భంగా.. వనపర్తి దాచ సులోచన ఫంక్షన్ హాల్ లో గురువారం పదవి విరమణ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు హాజరై పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. దేశ అభివృద్ధికి ఉపాధ్యాయులు చేసే కృషి ఎంతో విలువైనదని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని పేర్కొన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు శివ కుమార్ ను ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. శివ కుమార్ భావి జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్, జిల్లాఏఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున,దాసరాజు, భాస్కర్, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి

### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం మదనాపూర్ మండలం గోపన్ పేట గ్రామంలో నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులతో మాట్లాడి, ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం రాచాల మీడియాతో మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ యాజమాన్యం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా రైతులను నమ్మించి నకిలీ సీడ్స్ వ్యాపారం చేస్తుందన్నారు.అలంపూర్ నియోజకవర్గం, మారు మునగాల గ్రామానికి చెందిన లక్ష్మీకాంత రెడ్డి అనే ఏజెంట్ ఎకరానికి 40 బస్తాల దిగుబడి వస్తుందని నమ్మబలికి రైతులకు నకిలీ సీడ్స్ ఇచ్చారని, తీరా పంట చూస్తే ఎకరానికి 10 నుంచి 20 బస్తాలకు మించడం లేదన్నారు..ఆరుగాలం కష్టపడి తిండితినక, నిద్రలేక వ్యవసాయం చేస్తున్న రైతులకు నకిలీ విత్తనాలు పంపిణీ చేసి రైతులను తీవ్ర అప్పులపాలు చేసిన నూజివీడు కంపెనీపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ , ఎస్పీ కి విజ్ఞప్తి చేశారు.మాకు విత్తనాలు విక్రయించిన ఏజెంట్ ఫోన్ ఎత్తడం లేదని, ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, తమకు ఎలాగైనా న్యాయం జరిగేలా చూడాలని స్థానిక రైతులు రాచాలతో మొరపెట్టుకున్నారు.వెంటనే ఏజెంటుకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో హెడ్ ఆఫీస్ కు ఫోన్ చేయగా అతడు నిర్లక్ష్య సమాధానం ఇవ్వడంతో అతడిపై రాచాల ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సాగుకు సరిపడా విత్తనాలు సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, రైతులు కొండన్న, ఆంజనేయులు, వెంకటేష్, విష్ణు గౌడ్, మహమూద, వెంకటన్న, దాసరి కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో గొలుసు అపహరించిన అగంతకులు!



**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
గురువారం ఖమ్మంజిల్లా పెనుబల్లి మండల పరిధిలోని కొత్త కారాయిగూడెం గ్రామానికి చెందిన పోట్రు రాణి తన భర్త సత్యంబాబుతో కలసి ద్విచక్ర వాహనంపై సత్తుపల్లి శుభకార్యానికి వెళ్లి వస్తూ ఉండగా కొత్తలంకపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో వెనుక నుంచి పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు వచ్చి మెడలో నాలుగున్నర కాసులు బరువు ఉన్న పుస్తెలు తాడును లాక్కొని వెళ్లారు. నిందితులు లంకపల్లి నుండి పల్లెవాడ, చౌడవరం వైపు వెళ్లినట్లుగా చూసిన వారు చెబుతున్నారు. వి య్యం బంజర పోలీసుల కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# ఛలో ఈ.డీ ఆఫీస్




**సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:**
నేషనల్ హెరాల్డ్ స్కాం విషయంలో ఏ.ఐ.సి.సి అగ్రనేతలు అయిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను ఈ.డి చేర్చడం పై టీ.పీ.సీ.సీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌లపై స్పెషల్ డ్రైవ్... 15 కేసులు నమోదు

## -ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** మైనర్ డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి పెట్టిన ట్రాఫిక్ పోలీసులు ఏడు రోజుల్లో 15 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.
పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు స్కూల్ విద్యార్థుల వేసవి సెలవులు దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజు వాహనాల తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఇటీవల కాలంలో మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడటంతో పాటు రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పోలీసులు తనిఖీలు మరింత ముమ్మరం చేశామని తెలిపారు. మైనర్లు బైకులు,
ర్యాష్ డ్రైవింగ్ అదేవిధంగాకార్లు నడుపుతూ పట్టుబడ్డుతున్నారని తెలిపారు.
పాఠశాలలకు సెలవుల సమయంలో తల్లిదండ్రులు వారి పిల్లల కదలికలపై దృష్టి పెట్టాలని, వాహనాలు ఇవ్వకుండా కట్టడి చేయాలని విజ్ఞప్తి చేశారు.
డ్రైవింగ్ చేస్తున్న మైనర్ల పై ప్రమాదాలు చేసి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. కొందరు యువకులు ద్విచక్ర వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి అధిక శబ్దం వచ్చే వాటినిఅమర్చుతూ..పాదచారులను భయభ్రాంతులు కలిగేలా రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు .నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలకు తీసుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## పేదలకు నాణ్యతతో కూడిన సన్న బియ్యం పంపిణీ చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



పెద్దమందడి మండలం జంగమయ్య పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాలచందర్ స్వగృహంలో పేదలకు అందజేస్తున్న సన్న బియ్యం తో వండిన ఆహారాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గురువారం రోజు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ...ప్రజా ప్రభుత్వం పేదలకు నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర మొత్తంలో దాదాపు మూడు కోట్ల నాలుగు లక్షల మంది పేదలకు సన్నబియ్యం అందుతున్నాయని వారన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పం అని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. పేదలకు ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో జంగమయ్యపల్లి గ్రామ ప్రజలు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్ , పెద్దమందడి మండల్ సింగల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్యం, జిల్లా ఎఐపిసి ఉపాధ్యక్షులు నాగార్జున, మండల్ బీసీ సెల్ అధ్యక్షుడు రఘు, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, వనపర్తి మండల్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ ,మాజీ సర్పంచులు వాకిటి శ్రీనివాసులు, కొండ రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేంద్ర రెడ్డి ,సుభాష్ , రాములు, విక్రం రెడ్డి, అంజి, కాంగ్రెస్ పార్టీనాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

దళితవాడలో సన్న బియ్యం భోజనం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ సురభి





**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మారుమూల ప్రాంతాల్లోని పేదలు సైతం, ఎమ్మెల్యే, ఎంపీ కలెక్టర్లు, సంపన్నులు తినే భోజనాన్ని తినాలన్న ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం వనపర్తి జిల్లా పెద్దమందడి మండల కేంద్రం దళితవాడ లోని నరసమ్మ ఇంట్లో ఆయన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి గారితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసే సన్నబియ్యాన్ని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పెద్దమందడి మండల తాసిల్దార్ సరస్వతి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది తమ విధుల పట్ల నిబద్ధతో పని చేయాలని.

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్. ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్, ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ పై సిబ్బందికి శిక్షణ తరగతులు:






**సంగారెడ్డి బ్యూరో తెలంగాణ ముచ్చట్లు,**
ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ వినియోగం గురించి జిల్లా పోలీసు స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, రెండవ రోజు శిక్షణలో భాగంగా ఈ రోజు తేది: 17.04.2025 నాడు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ప్రత్యేకంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ట్రైనింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని, ఈ డివైస్ ల వినియోగం గురించి ఎలాంటి సందేహాలున్న ఈ శిక్షణ తరగతులలో నివృత్తి చేసుకోవాలని అన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరూ ఈ ఫింగర్ ప్రింట్ లైవ్ స్కానర్ ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ ల పై నైపుణ్యత కలిగి తమ,తమ పోలీసు స్టేషన్ లలో నమోదు అవుతున్న వివిధ రకాల ఆస్థి సంబంధిత నేరాలు, సస్పెక్ట్ చెక్ మరియు గుర్తు తెలియని మృతదేహాలను పింగర్ ప్రింట్స్ సేకరించి, కేసుల చేదనకు కృషి చేయాలని ఎస్పీ సిబ్బందికి సూచించారు.

అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కూడా తమ విధులలో పూర్తి నిబద్ధతితో పని చేయాలని, తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ తమన తమ విధుల పట్ల శ్రద్ధవహించి, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, సబ్-ఇన్స్పెక్టర్ పింకీ కుమారి సిబ్బంది సేవలు అభినందనీయమని, జిల్లాలో ఎన్నో ఆస్తి సంబధిత నేరాలను, గుర్తు తెలియని మృతదేహాలను పింగర్ ప్రింట్స్ ఆధారంగా గుర్తించడం జరిగిందిని, వీరి సేవలను అభినందించారు. ఈ రెండు రోజుల శిక్షణ తరగతులలో ఇన్స్పెక్టర్ నాగేశ్వర రావ్, సబ్ ఇన్స్పెక్టర్ పింకీ కుమారి, జయసింహ పిసి ప్యాకల్టీ గా సిబ్బందికి ప్రింట్ లైవ్ స్కానర్ మరియు ఎం.ఎస్.సి.డి పాపిలోన్ డివైస్ నైపుణ్యత పై శిక్షణను ఇచ్చారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు

### త్వరలోనే ప్రతి ఒక్కరికి భూదార్ కార్డు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు.గురువారం ఖిల్లా గణపురం, పెద్దమందడి మండల కేంద్రంలోని రైతు వేదికలో 'భూ భారతి' భూమి హక్కుల రికార్డు – 2025 చట్టం గురించి, అందులోని ముఖ్యాంశాల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్డీవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు భూభారతి చట్టంలోని ముఖ్యంశాలను రైతులకు వివరించారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా అయితే ఉంటుందో, అదే మాదిరిగా భూ భారతి 2025 చట్టం ద్వారా రాష్ట్రంలోని ప్రతి భూకమతానికి భూధార్ కార్డు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలోని రైతులు, మేధావులు, నాయకులు సహా అందరి సలహాలు, సూచనలతోనే ప్రభుత్వం భూ భారతి చట్టం – 2025 ను రూపొందించి అమలులోకి తెచ్చిందని చెప్పారు. గతంలో అమల్లో ఉన్న ధరణి కారణంగా రైతులకు అనేక సమస్యలు ఎదురయ్యాయని, ఇప్పుడు ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టంతో అన్ని వివాదాలకు పరిష్కారం దొరుకుతుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. చట్టంలో ఉన్న నియమాలను అమలు చేయడంలో రెవెన్యూ అధికారులది కీలక పాత్ర అని, కాబట్టి వారు ఈ చట్టాన్ని అమలు చేయడంలో వారికి ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు ఏ విధంగా ఉంటుందో, అదేవిధంగా ఈ భూభారతి చట్టం ద్వారా ప్రతి ఒక్క భూమికి భుదార్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.ఇవే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందిస్తుందని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు సైతం కట్టించేందుకు వేగంగా అడుగులు ముందుకు వేస్తుందని అన్నారు.రాజీవ్ యువ వికాసంతో యువతకు స్వయం ఉపాధి బాటలు వేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అంతేకాకుండా, మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించడం, మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి ఆర్టీసీ లో పెట్టించి మహిళల్ని వాటికి యజమానులను చేస్తుందన్నారు.విద్యార్థుల చదువు కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం మార్కెట్ యార్డ్ ను సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:** తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచన మేరకు గురువారం ఉదయం మధిర మార్కెట్ యార్డు ను రెగ్యులర్ చేయడానికి సాధ్యా,సాధ్యాలపై అవగాహన కొరకు ఇప్పటికే రెగ్యులర్ మార్కెట్ గా ఉన్న ఖమ్మం మార్కెట్ యార్డ్ ను మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ కె చంద్రశేఖర్,సూపర్ వైజర్ దినేష్ కుమార్ తో కలిసి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ వై హనుమంతరావు, సెక్రటరీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు లోని మిర్చి తదితర వాణిజ్య పంటల క్రయ,విక్రయాలను అక్కడ ఉన్న రైతులు, కమిషన్ దారు, ట్రేడర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను మరియు యార్డ్ నిర్వాహణ తదితర అంశాలపై చర్చించినారు....

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందాయి.

- ఆరు గ్యారెంటీల మాయమాటలతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- అందరికీ అండగా ఉంటాం. బీఆర్ఎస్ తిరిగి మళ్లీ అధికారంలోకి వస్తుంది
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలి రండి.

పాలేరు నియోజకవర్గ స్థాయి పార్టీ సన్నాహక సమావేశం లో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తాగుకి, సాగుకి నీరు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్న రోజుల్లో మన నాయకుడు కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం లో అధికారం చేపట్టిన తరువాత రైతులు, బడుగు బలహీన వర్గాలు, పేదవాడి కష్టాలు తీరాలని, రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలని కేసీఆర్ కంకణం కట్టుకొని పదేళ్లల్లో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు తెలిపారు.



గురువారం నాడు తిరుమలాయపాలెం మండలం లో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సన్నాహకంగా మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రైతులు ఆనందంగా పంట సాగు చేశారని రాష్ట్రం అభివృద్ధిలో పరుగెడుతున్న సమయం లో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు, మోసపు మాటలు చెప్పే సరికి ప్రజలు కూడా మోసపోయారని పేర్కొన్నారు. ఎన్నికల్లో వాళ్లు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు తప్ప మరే హామీ అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు ఇస్తామన్న రెండువేల రూపాయల సాయం సహా ఇందిరమ్మ ఇల్లు, చేయూత, యువత కు ఇచ్చిన హామీలు, ఆడబిడ్డ పెళ్లికి ఇస్తామన్న తులం బంగారం ఇవ్వకుండా అన్ని వర్గాల వారిని మోసం చేశారని తెలిపారు. ఆరు గ్యారెంటీల పేరుతో అందరినీ మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. పొరపాటు జరిగిపోయిందని ప్రజలు తెలుసుకున్నారని పార్టీలకు అతీతంగా కేసీఆర్ పాలనతోనే ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజల్లో చర్చ జరుగుతుందన్నారు. వరంగల్ లో జరిగే సభలో కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే ప్రసంగం ఉంటుందని ప్రజలందరూ తప్పకుండా రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమని గెలుపు చూశాం, ఓటమి చూశామని ప్రజల ఆశీర్వాదం తో అదే పార్లమెంట్ లో తెలంగాణ బిడ్డగా లోక్ సభలో తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు మొదటి ఓటు వేసిన వాడినని ఆయన గుర్తు చేశారు. ఓడినప్పటికీ అందరికీ అండగా ఉంటామని మళ్లీ తిరిగి రాష్ట్రం లో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని స్పష్టం చేశారు. 27న వరంగల్ లో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, తాళ్లూరు జీవన్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, బెల్ల%శీ% వేణుగోపాల్, ఉన్న%శీ% బ్రహ్మయ్య, వేముల వీరయ్య , మాజీ జడ్పిటిసి వరప్రసాద్, మాజీ ఎంపీపీ బెల్లం ఉమ, ఆసిఫ్ పాషా, మల్లీడి వెంకన్న, కొండబాల వెంకన్న, లక్ష్మణ్, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలి......

-జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ
-ముదిగొండ ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
నిర్ణీత గడువులోగా యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. గురువారం ఇంచార్జి కలెక్టర్, ముదిగొండ మండల ఎంపిడిఓ కార్యాలయంలో యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ ప్రక్రియను పరిశీలించారు. ముదిగొండ మండలంలో ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం క్రింద ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసి, ఎంబీసీ అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ ద్వారా 3280 దరఖాస్తులు, ఆఫ్ లైన్ ద్వారా 1955 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలంలో ఇప్పటివరకు మొత్తం 1243 దరఖాస్తుల ధృవీకరణ పూర్తి చేసామని ఎంపీడీఓ శ్రీధర్ స్వామి ఇంచార్జీ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ నిర్ణీత గడువు లోగా మిగిలిన దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.
నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకం ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా యువతకు ఉపాధి దొరికేలా యూనిట్ల ఏర్పాటు జరగాలని, ప్రతి మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి మంజూరు చేసే యూనిట్ లక్ష్యాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉండాలని అన్నారు. లాభసాటి యూనిట్లను గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకే రకమైన యూనిట్లు అధికంగా గ్రౌండ్ కాకుండా జాగ్రత్త వహించాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. అర్హులను ఎంపిక చేసిన తర్వాత వారికి అవసరమైన శిక్షణ అందించిన తర్వాత యూనిట్ గ్రౌండ్ చేయడం జరుగుతుందని అన్నారు. మనం తిరస్కరించే దరఖాస్తుకు గల కారణాలను సైతం తెలియజేయాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు. ఇంచార్జి కలెక్టర్ తనిఖీ సందర్భంగా మండల తహసిల్దార్ సునీత ఎలిజబెత్, పంచాయతీ కార్యదర్శి, అధికారులు, తదితరులు ఉన్నారు.

# టీయుడబ్ల్యూజే పక్షాన వినతి పత్రం అందజేత....

**తెలంగాణ ముచ్చట్లు :** జర్నలిస్టుల సమస్యలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఎం హనుమంతరావు కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) పక్షాన వినతి పత్రాలు అందజేయడం జరిగింది. వెంటనే స్పందించి వారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాలలో అవకాశం కల్పిస్తామని, జిల్లాలోని ఇళ్లస్థలాల పట్టాలు వున్న జర్నలిస్టులకు స్థలాల కేటాయింపు పై హామీ ఇచ్చారు. బీబీనగర్ ఎయిమ్స్ లో జర్నలిస్టుల వెల్నెస్ సెంటర్ ఏర్పాటు, అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టుల కుటుంబాలకు ఓపి సేవలలో ప్రాధాన్యత ఇవ్వాలని ఎయిమ్స్ అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు..కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యంబ నరసింహులు, పోతంశెట్టి కరుణాకర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం, సీనియర్ జర్నలిస్టులు,యూనియన్ నాయకులు జీవి శ్రీనివాస్, కె సోమయ్య, జి హరిబాబు, కె మల్లేశం,పి ఆనంద్, పాశం నవీన్, ఎం డి జమాల్, మహేష్, ఉదయ్ రెడ్డి, దిలీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి...

-జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. శ్రీజ
-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం
-నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు ప్రారంభించిన ఇంచార్జ్ కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని ఇంచార్జ్ కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు.
గురువారం నేలకొండపల్లి మండలం నాచేపల్లి రైతు వేదికలో చేపట్టిన రెవెన్యూ సదస్సును ఇంచార్జ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావియ్యకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, ఆర్ఓఆర్ మార్పులు, చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్య లు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.
హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యూటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు.
భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులను మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం చట్టంలో ఉందన్నారు.
హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించు కోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ అన్నారు.
గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 113 దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు, రశీదులు అందజేశారు.
రెవెన్యూ సదస్సును అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సందర్శించి, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చినవి, ఏ ఏ సమస్యలు ఎక్కువగా వస్తున్నవి అడిగి తెలుసు కున్నారు. రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సమస్య పరిష్కారంపై భరోసా కల్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి, పాలేరు నియోజక వర్గ ఇంచార్జ్ అధికారి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం - పానుగంటి నరసింహారెడ్డి

- భారత రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఫలితంగా ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నాం

**తెలంగాణ ముచ్చట్లు :** ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం అని జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నాగారం మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగారం, నాగారం బంగ్లా గ్రామాలలో ఏఐసీసీ పిలుపు మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో నాగారం, నాగారం బంగ్లా గ్రామాలలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మార్చాలని కుట్రలో భాగంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానిస్తూ పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా పలికిన మాటలను నిరసిస్తూ భారత రాజ్యాంగానికి పొంచి ఉన్న ముప్పును గ్రహించి దేశ ప్రజలకు వివరించి మేలుకొల్పడం ద్వారా భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేసి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతుందని తెలిపారు. అందులో భాగంగా భారత రాజ్యాంగాన్ని రక్షించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ (బాపు) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్( భీమ్) భారత రాజ్యాంగం (సంవిధాన్ ) ఆదర్శాలను దేశ ప్రజలకు మరొకసారి తెలియచేస్తూ ఈ నినాధాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రజలలోకి తీసుకు వెళుతుందని అన్నారు.

భారత దేశంలో ఉన్నటువంటి భూమిని పంటలను సాధ్యమైనంత దోచుకుపోతున్న సమయంలో ఆనాడు ఉన్నటువంటి భూస్వామ్య వ్యవస్థ లో భాగంగా ఎవరికి మాట్లాడే హక్కు లేదు స్వేచ్ఛ లేదు తినడానికి తిండి లేదు ఆకలి అవమానంతో ప్రజలంతా నిరాశ్రయులై




దీనావస్థలో బ్రతుకుతున్న సమయంలో భారత జాతీయోద్యమ నాయకులు అనేకమంది కొట్లాడుతున్న సమయంలో అహింస మార్గంలో,సత్యాగ్రహ పద్ధతిలో పోరాటం చేసి ప్రజల మద్దతుతోనే స్వతంత్రాన్ని మహాత్మా గాంధీ నాయకత్వంలో సాధించుకున్నాము అందుకే గాంధీని బాపు అని అంటున్నాము అందుకు నిదర్శనంగా జై బాపు అని అన్నారు. తెల్లోళ్ల నుండి సాధించుకున్న స్వతంత్ర భారతదేశాన్ని ఎలా పరిపాలించుకోవాలని హక్కులు ఎలా ఉండాలి ఎట్లా ముందుకు పోవాలి ప్రజలందరూ తన సొంత కాళ్ల మీద నిలబడి స్వేచ్ఛగా జీవించే విధంగా ప్రజలందరూ ఈ దేశ మౌలిక సదుపాయాలు అనేక రకాలుగా ఉన్నటువంటి వనరులను అవకాశాలను ఎలా వినియోగించుకోవాలి అనే చర్చ జరిగినపుడు రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి అధ్యక్షునిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఎన్నుకోవడం ద్వారా ఆయన మనల్ని ఎవరు పరిపాలించాలి ఎట్లా పరిపాలించాలి సర్పంచ్ ఎంపీటీసీ ఎమ్మెల్యే ఎంపీలను ఎలా ఎన్నుకోవాలి మండలాలు జిల్లాలు రాష్ట్రాలు దేశాన్ని ఎట్లా పొరపాలించాలి పరిపాలనలో భాగంగా ఈ దేశాన్ని ఎట్లా అభివృద్ధి చేసుకోవాలి ఈ దేశంలో ఉన్నటువంటి అన్ని కులాల, వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తూ ప్రజలు తలెత్తుకొని జీవించే విధంగా శాంతి సౌభ్రాతృత్వాన్ని కాపాడే విధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులలో భారత రాజ్యాంగాన్ని రచించి అందులో ఓటు హక్కును కల్పించి మాట్లాడే హక్కును స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించి పని గంటలను తగ్గించి ఆనాడు స్త్రీల పట్ల ఉన్న వివక్షతను తొలగించి స్త్రీలకు రిజర్వేషన్లు కల్పించాడని అన్నారు.ఈరోజు మనం స్వేచ్ఛగా మాట్లాడగలుగుతున్నాం స్వేచ్ఛగా బ్రతకగలుగుతున్నాం స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నాం ప్రశ్నించగలుగుతున్నాం అని అంటే దానికి కారణం బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం. ఈరోజు భారతదేశ వ్యవస్థ మొత్తం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పైన ఆధారపడి ప్రజాస్వామ్యబద్ధంగా నడుస్తున్నది. అంతటి మహెూన్నతమైన వ్యక్తి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించడం లేదా ఆయన ఆలోచనలను వ్యతిరేకించడం అంటే దేశంలోని తొంబై శాతం ప్రజల హక్కులను ఉల్లంఘించడం గానే భావించాలని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి ఒకప్పుడు ఉన్నటువంటి మనువాధాన్ని మళ్లీ తీసుకురావడం వల్ల ప్రజలను అనగారిన స్థితిలోకి నెట్టి వేయడం బానిసత్వంలోకి నెట్టి వేయడం మళ్ళీ రజాకారుల పాలన తీసుకొచ్చే విధంగా నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని దాన్ని తిప్పికొట్టేందుకే అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని జై భీమ్ నినాదం తీసుకున్నామని తెలియజేశారు. ఇంత గొప్పగా రచించుకున్న మన రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుకోవడానికి (రాజ్యాంగం) సంవిధాన్ నినాదం కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందుకు తీసుకువెళుతుందని తెలియజేశారు. ఏక మతం ఏక కులం అందరు సమానులమే అంటూనే స్వేచ్ఛ లేకుండా చేయాలని, కొత్త రాజ్యాంగం తీసుకురావాలని మత ఛాందసవాదులు,మనువాదులు కుల, మత అంతరాలు ఉండాలని వెనుకటి రోజులని తీసుకురావాలని చూస్తున్నా విషయాన్ని గమనించి రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే ప్రజలంతా అనచివేయబడతారని హక్కులను కోల్పోతారనే విషయాన్ని గ్రహించి ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసి వివరించి రాజ్యాంగాన్ని రక్షించడంలో భాగంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి



విస్తృతంగా తీసుకుపోతుందని తెలియజేశారు. నాగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చడానికి మనువాదాన్ని ముందుకు తీసుకుపోవడానికి మతతత్వ పార్టీలు కుట్రలు పన్నుతున్నాయని అందుకొరకే ఈ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని, గత 11 రోజులుగా ఈ కార్యక్రమానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులకు మండల నాయకులకు పిఎసిఎస్ చైర్మన్ లకు డైరెక్టర్లకు మార్కెట్ కమిటీ డైరెక్టర్లకు ఐఎన్టీయూసీ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు గ్రామ శాఖ అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ అరవై కోట్లతో అప్పుగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పజెప్పిందని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో భాగంగా రైతులకు పేదలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని అందులో భాగంగా రేషన్ కార్డు పై సన్నబియ్యాన్ని అందిస్తుందని యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని, భూభారతి కొత్త చట్టాన్ని తీసుకొచ్చిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జాజుల వీరయ్య, కడారి రజనీకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అలకుంట్ల బాలకృష్ణ, పిఎసిఎస్ వైస్ ఇంద్రసేనారెడ్డి, తిరుమలగిరి మార్కెట్ డైరెక్టర్లు జంపాల రవి, కందే అంజయ్య, బీసీ సెల్ అధ్యక్షులు కొండ మల్లేష్, సీనియర్ నాయకులు పసుపులేటి వెంకటరెడ్డి కన్నెబోయిన వెంకట బిక్షం, కడారి సోమయ్య,చిప్పలపల్లి విక్రమ్,కడియం పరమేష్, నాగారం మాజీ గ్రామ సర్పంచి కన్నెబోయిన రామ్మూర్తి యాదవ్, మహిళ నాయకురాలు కడారి సుజాత, సావిత్ర, నాగారం గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, నాగారం బంగ్లా గ్రామ శాఖ అధ్యక్షులు మోహన్ రెడ్డి,గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పలపల్లి మల్సూర్, ఉపేందర్, మధు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ వలి, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు కన్నెబోయిన నాగరాజు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, కొమ్ము నరేష్, దేవరకొండ కిరణ్, ప్రధాన కార్యదర్శి జక్కలి నరేష్, సెక్రెటరీ కన్నెబోయిన లింగమల్లు, ఆకారపు కృష్ణ, నాగారం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన మధు, నాగారం బంగ్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడ్డేటి సురేష్, గ్రామ ప్రధాన కార్యదర్శి భైరబోయిన మహేష్, దున్నపోతుల చంద్రశేఖర్, శివ, శ్రీకాంత్, యాదగిరి, కొమ్ము ఏక స్వామి,కన్నెబోయిన శేఖర్, చిప్పలపల్లి అంజయ్య పరశురాములు గద్దల సైదులు, అనంతుల వెంకటయ్య, జటంగి వీరయ్య , చిప్పలపల్లి సోమయ్య,ఆకారపు శ్రీను, గ్రామస్తులు,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తెలంగాణ ముచ్చట్లు :** హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో కాకతీయ యూనివర్శిటీ మహిళా కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ... ఓరుగల్లు కు మణిహారంగా పేరుపొందిన కాకతీయ విశ్వవిద్యాలయం ఖ్యాతిని మరింత పెంచాలే విద్యార్థులు చదువుల్లో రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను, ఉపాధ్యాయుల ఆంక్షాంక్షలను నెరవేర్చాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని తమ ఉజ్వల భవిష్యత్తును చేరుకోవాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ఆశించిన పే బ్యాక్ టు సొసైటీ ఆశయ సాధనలో ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలన్నారు.యూనివర్సిటీ సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కార దిశగా కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మాధవి, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ ఎనమాముల మార్కెట్ లో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పర్చిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూమహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి, ఈ మహిళా శక్తి క్యాంటీన్ లో దోహదపడతాయని అన్నారు. అమ్మ చేతి వంట నాణ్యతను అందించాలని నిర్వాహకులను కోరారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, గతంలో డ్వాక్రా మహిళా సంఘాల అక్కచెల్లెమ్మలకు 0 వడ్డీ రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వ నీదే అని నూతనంగా ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి తొలి ప్రాధాన్యతనిస్తూ మహాలక్ష్మి, గృహలక్ష్మి లాంటి పథకాలతో మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాల మహిళా అభ్యున్నతికి రాష్ట్ర ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యశారదా దేవి, అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి,





మార్కెటింగ్ జె.డి శ్రీనివాస్, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, పాల్గొన్నారు

# సినిమా



## సమంత ఆసక్తికర వ్యాఖ్యలు..

హీరోయిన్ సమంత కొన్నాళ్లుగా సినీరంగంలో సైలెంట్ అయిన సంగతి తెలిసిందే. అనారోగ్య సమస్యలతో విశ్రాంతి తీసుకున్న సామ్.. ఇప్పుడిప్పుడిప్పుడే సినిమాల్లో నటించేందుకు యాక్టివ్ అయ్యింది. అలాగే ఇప్పుడు ఆమె ఎక్కువగా వెబ్ సిరీస్ పై ఫోకస్ పెట్టింది. వీటితోపాటు సామాజిక సమస్యలపై పనిచేస్తుంది. ఇప్పుడు మహిళల తరుపున మాట్లాడుతున్నారు. తాజాగా తన పాడ్ కాస్ట్ లో మహిళల పీరియడ్స్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇప్పటికీ ఈ విషయం గురించి బహిరంగంగా మాట్లాడాటానికి సిగ్గుపడుతున్నానని ఆమె తన నిరాశను వ్యక్తం చేసింది. ప్రస్తుతం సామ్ చేసిన కామెట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.సమంత మాట్లాడుతూ.. "మహిళలుగా మేము ఇంత దూరం వచ్చాము. అయినప్పటికీ పీరియడ్స్ విషయానికి వస్తే మేము మౌనంగా ఉండిపోతాము. మేము ఈ విషయం గురించి చిన్నగా మాట్లాడుతాము. ఎందుకంటే ఆ విషయాన్ని బహిరంగంగా చెప్పాలంటే మేము అవమానంగా భావిస్తున్నాము. ఈ మనస్తత్వాన్ని అమ్మాయిలుగా మేము మార్చుకోవాలి. ఈ ఋతు చక్రం (%వీవఅర్తీఋశ్రీ జఎశ్రీవ%) అనేది చాలా శక్తివంతమైనది. ఇది జీవితాన్ని ధృవీకరిస్తుంది. ఇది సిగ్గుపడాల్సిన లేదా తేలికగా తీసుకోవాల్సిన విషయం కాదు.. మన మనస్సులను, శరీరాలను ఋతుచక్రం ఎలా ప్రభావితం చేస్తుందో మనం ప్రతి సంవత్సరం నేర్చుకోవడం కొనసాగించాలి " అంటూ చెప్పుకొచ్చింది. ఇదిలా ఉంటే నిర్మాత సామ్ నిర్మించిన శుభం చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది. ఇటీవల విడుదలైన టీజర్ ఆకట్టుకుంది. అలాగే మా ఇంటి బంగారం అనే సినిమాలో నటిస్తుంది సామ్. ప్రస్తుతం రాజ్, డీకే దర్శకత్వం వహిస్తున్న రక్త బ్రహ్మాండ: ది బ్లడీ కింగ్ డమ్ చిత్రంలో నటిస్తుంది సామ్.



## సైలెంట్ గా మీ బరువు పెంచే ఫుడ్స్ ఇవే..! వెంటనే జాగ్రత్తపడండి



వైట్ బ్రెడ్ అనేది చాలా మందికి అల్పాహారం రూపంలో ఇష్టమైన ఆహారం. అయితే ఇది పూర్తిగా మైదాతో తయారవుతుంది. ఇందులో ఉన్న రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లు రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచుతాయి. దీని వల్ల ఆకలి త్వరగా వేయటం, మళ్లీ తినే తత్వం పెరగడం జరుగుతుంది. ఇలా పదే పదే తినడం వల్ల శరీర బరువు మెల్లిగా పెరుగుతుంది. పాలు లేదా జామ్‌తో కలిపి తినడం వల్ల ఇంకా ఎక్కువ చక్కెర శరీరంలోకి చేరుతుంది.ఇక పాస్తా విషయానికి వస్తే ఇది కూడా మైదా, ఆలివ్ ఆయిల్, చీజ్ వంటి పదార్థాలతో తయారవుతుంది. ఇవన్నీ అధిక కార్బోహైడ్రేట్లు, కొవ్వుతో కూడి ఉంటాయి. పాస్తా ఎక్కువగా తినడం వల్ల శరీరానికి అధిక శాతం కేలరీలు చేరుతాయి. దీంతో పాటు ఫైబర్ తక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ సరిగా జరగదు. దీని ఫలితంగా ఫ్యాట్ పెరిగి బరువు పెరగడానికి దోహదపడుతుంది.

బేకరీ ఫుడ్స్ అంటే కేకులు, పేస్ట్రీలు, పఫ్‌లు, బన్లు మొదలైనవి. ఇవి చూడడానికి ఆకర్షణీయంగా ఉంటాయి, తినడానికి రుచిగా కూడా ఉంటాయి. కానీ వీటిలో చక్కెర, మైదా, ఘీ, బటర్ వంటి పదార్థాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి తాత్కాలికంగా శక్తిని ఇచ్చినా మలబద్ధకాన్ని పెంచి కొవ్వును నిల్వ చేసే విధంగా పని చేస్తాయి. దీని వల్ల శరీర బరువు పెరగడం జరుగుతుంది.రెడ్ మీట్ అంటే మటన్, బీఫ్, పోర్క్ వంటి మాంసాలు. ఇవి ప్రొటీన్లు ఉన్నా ఇందులో ఉన్న సాచ్యురేటెడ్ ఫ్యాట్ అధికంగా ఉంటుంది. రెగ్యులర్‌గా ఇవి తినడం వల్ల బరువు పెరగటమే కాకుండా హృదయ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉంటాయి. ఫ్రై చేసి తినడం వల్ల దీనిలోని ఫ్యాట్ శాతం మరింత పెరిగి మెటబాలిజాన్ని మందగించేస్తుంది.

స్వీట్ గా ఉండే కూల్‌డ్రింక్స్ కూడా బరువు పెరగడానికి కీలకమైన కారకం. ఇవి తాగడానికి కూలుగా, స్వీట్ గా ఉన్నా ఇందులో అధికంగా హై ఫ్రుక్టోస్ కార్న్ సిరప్ లేదా చక్కెర వాడుతారు. ఇవి శరీరంలో త్వరగా గ్లూకోజ్‌గా మారి ఫ్యాట్‌గా నిల్వవుతాయి. వేసవిలో తరచూ వీటిని తాగడం వల్ల డీహైడ్రేషన్ కాకుండా బరువు పెరగడం జరుగుతుంది.

ప్రాసెస్ చేసిన ఫుడ్.. రెడీ టు ఈట్, ప్యాకెజ్డ్ ఐటమ్స్ కూడా బరువుని పెంచే ప్రమాదం కలిగి ఉంటాయి. ఇవి ఎక్కువగా ప్రిజర్వేటివ్ లు, సోడియం, ఫ్లేవరింగ్ ఏజెంట్స్‌తో తయారవుతాయి. దీని వల్ల మానవ శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవడంతో పాటు.. పొట్ట చుట్టూ ఫ్యాట్ పేరుకుపోతుంది. దీంతో బరువు మెల్లిగా పెరుగుతుంది. ఈ రకమైన ఆహార పదార్థాలను మితంగా తీసుకోవడం ద్వారా శరీర బరువును నియంత్రణలో ఉంచుకోవచ్చు. ఆరోగ్యంగా ఉండాలంటే నూనె తక్కువగా ఉండే ఆహారాలు, తాజా పండ్లు, కూరగాయలు, తక్కువ ప్రాసెసింగ్ ఉన్న పదార్థాలు తీసుకోవడం మంచిది.

## ఆ రెండు యాక్టివా స్కూటర్స్‌పై ఆఫర్ల జాతర..



హెరీండా టూ-వీలర్స్ ఇండియా కొత్త యాక్టివా 110, యాక్టివా 125 మోడళ్ల కొనుగోలుపై 3 సంవత్సరాల ఉచిత సర్వీస్ ప్యాకేజీతో పాటు రూ.5,500 వరకు విలువైన అదనపు ప్రయోజనాలను ప్రకటించింది. హెరీండా యాక్టివా 110, హెరీండా యాక్టివా 125 రెండూ ఇటీవల 2025 మోడల్ ఇయర్ అప్‌డేట్‌తో లాంచ్ చేశారు. ఈ రెండు స్కూటర్లు ప్రస్తుతం ఓబీడీ 2బీ కంప్లైంట్ ఇంజిన్‌తో రానున్నాయి. ఈ రెండు స్కూటర్లు భారత మార్కెట్లో అత్యధికంగా అమ్ముడవుతున్న స్కూటర్లుగా రికార్డు సృష్టిస్తున్నాయి. హెూండా యాక్టివా తాజా ఆఫర్లను ఏప్రిల్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్ పొందాలనుకునే వారు ఈ ప్రయోజనాల గురించి మరింత తెలుసుకోవడానికి వారి సమీప డీలర్షిప్‌ను సందర్శించాలని హెూండా ఎక్స్‌లో పోస్ట్ చేసింది. 2025 హెరీండా యాక్టివా ధర రూ.80,950 (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతుంది. యాక్టివాలో పవర్ తాజా ఓబీడీ- 2బీ ఉద్గార నిబంధనలకు అనుగుణంగా అప్‌డేటెడ్ 109.51 సీసీ సింగిల్-సిలిండర్ ఇంజిన్ ద్వారా వస్తుంది. ఈ స్కూటర్ 8,000 ఆర్‌పీఎం వద్ద 7.8 బీహెచ్‌పీ, 5,500 ఆర్‌పీఎం వద్ద 9.05 ఎన్ఎం పీక్ టార్క్ వద్ద పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి ఐడిల్ స్టార్ట్/స్టాప్ సిస్టమ్‌తో అప్‌డేట్ చేశారు. ముఖ్యంగా బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన కొత్త 4.2 అంగుళాల టీఎఫ్‌టీ డిస్ప్లే ద్వారా నావిగేషన్, కాల్, ఎస్ఎంఎస్ అలెర్ట్స్ మరిన్ని ఫంక్షన్లను అందిస్తుంది. ఈ స్కూటర్ యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్ కూడాఉంటుంది. 2025 హెరీండా యాక్టివా ఇప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న హెచ్ఎంఎస్ఐ డీలర్ల వద్ద అందుబాటులో ఉంది. ఈ స్కూటర్ టీవీ జూపిటర్, హీరో ప్లెజర్ ప్లస్ వంటి స్కూటర్లకు గట్టి పోటీనిస్తుంది.

హెరీండా యాక్టివా 125 2025 హెరీండా యాక్టివా 125 ధర డీఎల్ఎక్స్ వేరియంట్ ధర రూ.94,922 నుంచి, హెచ్-స్మార్ట్ వేరియంట్ ధర రూ.97,146 (ఎక్స్- షోరూమ్) వరకు ఉంటుంది. 2025 హెరీండా యాక్టివా 125 పై పవర్ అప్ గ్రేడ్ చేసిన 123.92 సీసీ, సింగిల్- సిలిండర్ ఇంజిన్‌తో వస్తుంది. యాక్టివా 125 కూడా ఓబీడీ 2బీ అప్‌డేటెడ్ ఇంజిన్‌తో వస్తుంది. అలాగే ఈ స్కూటర్ 8.3 బీహెచ్‌పీ, 10.15 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మోటారు మెరుగైన ఇంధన సామర్థ్యంతో ఐక్లింగ్ స్టాప్ సిస్టమ్లో కూడా వస్తుంది. 2025 యాక్టివా 125 బ్లూటూత్ కనెక్టివిటీతో కూడిన కొత్త 4.2 అంగుళాల టీసీటీ డాష్ బోర్డ్ ఆకట్టుకుంటుంది. హెరీండా రోడిసింక్ యాప్ సపోర్ట్ చేసే ఈ స్కూటర్‌లో నావిగేషన్, కాల్/మెసేజ్ అలెర్ట్ వంటి ఫీచర్లు ఆకర్షిస్తాయి. ఈ స్కూటర్‌లో యూఎస్‌బీ టైప్-సీ ఛార్జింగ్ పోర్ట్ ఉంది.

## టాస్ గెలిచి కాటేరమ్మ కొడుకుల చేతికి బ్యాట్ అందించిన ముంబై!

ఐపీఎల్ 2025 సీజన్ వేడి రేగుతున్న తరుణంలో, హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్ (%వీ×%), పాట్ కమ్మిన్స్ కెప్టెన్సీలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (%బా=ఎ%) ఈ రోజు వాంఖడే స్టేడియంలో 33వ మ్యాచ్‌లో ఢీకొనబోతున్నాయి. టాస్ గెలిచిన ముంబై ఇండియన్స్ బౌలింగ్ ఎంచుకుంది. ఇది రెండు జట్లకూ ఎంతో కీలకమైన పోరుగా మారింది. ఎందుకంటే, ఇరు జట్లు కూడా ఈ సీజన్ తొలి ఆరు మ్యాచ్‌ల్లో చెరో రెండు విజయం మాత్రమే సాధించగా, పాయింట్ల పట్టికలో ముంబై ఏడవ స్థానంలో, హైదరాబాద్ తొమ్మిదవ స్థానంలో కొనసాగుతున్నాయి.ముంబై ఇండియన్స్ గత మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై సత్తాచాటింది. ముఖ్యంగా 19వ ఓవర్లో మూడు రనౌట్లు చేసి 12 పరుగుల తేడాతో విజయాన్ని చేజిక్కించుకుంది. ఆ మ్యాచ్‌లో ముంబై బౌలర్లు, ఫీల్డర్లు చాకచక్యంగా రాణించారు. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. అభిషేక్ శర్మ ఐపీఎల్ చరిత్రలో భారత ఆటగాడిగా అత్యధిక వ్యక్తిగత స్కోరు అయిన 141 పరుగులు (55 బంతుల్లో) చేసి సంచలనం సృష్టించాడు. అతని అద్భుతమైన ఇన్నింగ్స్‌తో %బా=ఎ% 246 పరుగుల భారీ లక్ష్యాన్ని కేవలం 18.3 ఓవర్లలో ఛేదించి అరుదైన విజయాన్ని నమోదు చేసింది. ఈ రోజు జరిగే మ్యాచ్‌ను ముంబై అభిమానులు, హైదరాబాద్ అభిమానులు పెద్ద ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. స్టాండింగ్స్ పరంగా చూస్తే, ముంబైకి ం0.104 నెట్ రన్ రేట్ ఉన్నప్పటికీ, %బా=ఎ% నాలుగు పరాజయాలతో -1.245 నెట్ రన్ రేట్‌తో అట్టడుగు స్థానానికి చేరింది. ఇది ప్రస్తుతం చెన్నై సూపర్ కింగ్స్ తర్వాత రెండవ చెత్త రికార్డు కావడం గమనార్హం.ఈ నేపథ్యంలో ముంబై వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో రెండు జట్లు తమ గెలుపు పరంపరను కొనసాగించేందుకు పూర్తి శక్తితో పోటీ పడనున్నాయి. ఒకవైపు హార్దిక్ పాండ్యా కెప్టెన్సీలో ముంబై ఫామ్‌ను కొనసాగించాలని భావిస్తుండగా, మరోవైపు పాట్ కమ్మిన్స్ నేతృత్వంలోని %బా=ఎ% ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతోంది. ఈ మ్యాచ్ నెగ్గే జట్టుకు పాయింట్ల పట్టికలో మరింత ముందుకు వెళ్లే అవకాశం లభిస్తుంది. ఫలితంగా ఈ పోరు అభిమానులకు ఆసక్తికరంగా, ఉత్కంఠభరితంగా సాగనుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ప్లేయింగ్ %శ×%): ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ (%ష%), ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, అనికేత్ వర్మ, పాట్ కమిన్స్ (సి), హర్షల్ పటేల్, జీషన్ అన్సారీ, మహ్మద్ షమీ, ఎషాన్ మలింగముంబై ఇండియన్స్ (ప్లేయింగ్ %శ×%): ర్యాన్ రికెల్టన్(%ష%), విల్ జాక్స్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(%ఏ%), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్ప్రీత్ బుమ్రా, కర్ణ్ శర్మ

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA, Printed at Amulya Publications and Printers Graphics, H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda, 506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor: BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in